# Alagalage Alagalage Lyrics

Song by Javed Ali | Garividi Lakshmi | Telugu

---

రాయే రంగుల్లోనే మునుగుతోందిరా
నాదం నగిశీలే దిద్దుతోందిరా
వనమే కదిలి వసంతం వైపు పరుగెడుతోందిరా
సరికొత్తగా తాను పురివిప్పి స్వర పుష్పమాయెరా
ఆఆఆ

అలలాగే అలలాగే అని అడుగే వేసే అటు వైపు
ఏల ఏలగా ఏల ఏలగా అని అడిగే ప్రతిదీ తన చూపు
కలలన్నీ ఎదురుగ నిలిచే కలామాతల్లే పిలిచే
మునుముందు జగమును ఏలే కలముఖముల మేధో దరికే
తనానే తందానానే అందరిలానే కాదంట తానే
మొత్తంగా నెత్తురులోనే నింపిందంట పాటను పుడుతూనే
అలలాగే అలలాగే అని అడుగే వేసే అటు వైపు
ఏల ఏలగా ఏల ఏలగా అని అడిగే ప్రతిదీ తన చూపు

సుతార సుందర నేత్రాలు సుదూర ఆశల ఆత్రాలు
శృతి లయలు విని పులకించే తన చెమలు చేతులు
గతాన తగిలిన గాయాలు మరింత మాన్పే గేయాలు
గతే మార్చి తనకిదే జీవమని చూపే తోవలు
తొలి నడక నడిచే పని పాదంలా ఉరుకులాట చూడు
ఎంత దూరమెళ్లోతన పయనం మొదలయ్యింది ఈనాడు
తప్పించుకోదు నిను ఏ గెలుపు శ్రమ ఉంటే నీ తోడు
ఉప్పొంగుతున్న ఏ వరదైనా చినుకేగా ఒకనాడు
మరిచింది వేదన తానే మునిగింది సాధనలోనే
ఆటంకముల అంకమే దాటింది కలతోనే
తనానే తందానానే అందరిలానే కాదంట తానే
మొత్తంగా నెత్తురులోనే నింపిందంట పాటను పుడుతూనే
అలలాగే అలలాగే అని అడుగే వేసే అటు వైపు
ఏల ఏలగా ఏల ఏలగా అని అడిగే ప్రతిదీ తన చూపు

హోఓ తనలోమొలిచిన తారకనే గగనం పొగిడి గజమాలేస్తే
ఇక దీని మించిన దివ్య సంబరం దివి భువిలోలేదే
తనలా ఎవరికీ వశపడని ఏకాగ్రత ప్రతిభ గల తలుపు తెరిచెనే వెలుగు పరిచెనే అతిశయమే కాదే
ఆఆఆ

నేర్చిన కలను గురుమ ముందుంచగ ఉరకలు వేసే అణువణుమ
ఓర్చెను తనలోపాట సయ్యాట జానపదాన కొత్త నెలమ
పండితులే పరవశముండే ప్రతిభ సహజంగా పొందే
ఇక ముందు ముందు జన గుండెలన్నీ ఏ తీరు నెలుతుండే
తనానే తందానానే అందరిలానే కాదంట తానే
మొత్తంగా నెత్తురులోనే నింపిందంట పాటను పుడుతూనే
అలలాగే అలలాగే అని అడుగే వేసే అటు వైపు

ఏల ఏలగా ఏల ఏలగా అని అడిగే ప్రతిదీ తన చూపు